

‘రైతు రాజ్యం’ తెస్తామని మాటలే కానీ, అన్నదాత గురించి కాంగ్రెస్ పట్టించుకున్న పాపాన పోలేదు. రైతు కష్టం తెలిసిన కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత.. అన్నదాతకు మంచికాలం మొదలైంది. ప్రభుత్వం 2020లో ‘రైతు వేదిక’ల నిర్మాణానికి రూపకల్పన చేసింది. ప్రతీ 5వేల ఎకరాలకు ఒక క్లస్టర్‌ను ఏర్పాటు చేసి, కస్టర్‌కు ఒకటి చొప్పున రాష్ట్రంలో 2,601 రైతు వేదికలను నిర్మించింది. దీనికోసం రూ.572 కోట్లు ఖర్చు చేసింది. ఈ వేదికల ద్వారా ఇప్పటి వరకు 23 లక్షల మంది రైతులకు సాగుపై శిక్షణ అందింది. దేశంలో మరే ఇతర రాష్ట్రంలోనూ రైతు వేదికలు లేవు, శిక్షణ ముచ్చట లేదు.

**ముందుకు పోదామా! ఎన్కకా!!**

## రైతు వేదిక.. అన్నదాతకు వేడుక

**రైతులు** కష్టసుఖాలు మాట్లాడుకోవాలనే ఆలోచనే చానా గొప్పది. తెలంగాణ రాకమునుపు రచ్చబండ కాడనో, ఏ సెట్టుకిందనో నలుగురైదుగురు మా తిప్పల గురించి మాట్లాడుకునేది. రైతు వేదికలొచ్చినాంక మా ఆలోచన గూడా మారింది. నెలకోపారి మీటింగు అయితాంది. దానికి ఎవుసం ఆఫీసర్లు అస్తున్నరు. ఏ పంట ఎప్పుడెయ్యాలి, ఏ మందులు ఎట్ల కొట్టాలి, కల్తీ ఇత్తనాలు ఎట్లుంటయ్, మంచియెట్లుంటయ్ గివన్నీ చెబుతున్నరు. వానకాలం సన్నాలు ఎయ్యమనీ, యాసంగిల దొడ్డురకం వడ్లు పెట్టమని చెప్తున్నరు. మా పొలంల జాగ ఏ బాపతో అడుగుతున్నరు. ఎర్రమట్టా, నల్లరేగడా అడిగి దాని మీద ఏ పంట ఎయ్యాలి, ఏం ఇత్తనం తీస్కోవాలి అని సలహాలు ఇస్తున్నరు. ఆల్లు చెప్పినట్టు చేస్తే పంట మంచిగొస్తున్నది. రైతు వేదిక అచ్చినంక ఊళ్ల మంచిగుంది. పంట మంచిగెల్తుంది, రేటు గిన మంచిగనే అస్తున్నది. ఒకప్పుడు రైతు ఆఫీసర్లు కన్లవడితే ఒట్టు. రైతు వేదిక కట్టినాంక సార్లే ఈడికి అస్తున్నరు. మీటింగ్ పెట్టి మరీ పిలుస్తున్నరు. ఇన్నొద్దులు పంటలు పండించుడు మాకు తెల్వదా అనుకుంటుండే! ఈ సార్లు సెప్పిన మాటలు మస్తు మార్పు చేసినయ్. రైతు వేదికలు మంచిగున్నయ్. ఇంకా సౌలతులు చేస్తమని కేసీఆర్ సారు చెప్తున్నడు. ఆయన ఇన్ని చేసుట్లనే కదా మా రైతుల మొఖాల్ల సంతోషం కానొస్తుంది.

• పడాల రాజన్న, రైతు పొలాస, జగిత్యాల జిల్లా




కరీంనగర్ | సోమవారం 20 నవంబర్ 2023 నమస్తే తెలంగాణ

# తెలంగాణ జైత్రయాత్ర 2023

www.ntnews.com



### రైతు కండ్లలో ఆనందం


పంటసాగు పసిపిల్లలను సాదినట్టే ఉంటది. ఎప్పటికప్పుడు పకడ్బందీగా పద్ధతులు పాటించాలి. క్షేత్రస్థాయిలో ఉండే వ్యవసాయ విస్తరణ అధికారి ఇచ్చే సమాచారం కీలకం. ప్రతి పదిహేను రోజులకు ఒకసారి, వీలైతే వారానికి ఒకసారి క్షేత్రస్థాయిలో పర్యటించాలి. ఏఈవోలది రైతుల దగ్గరికి వెళ్లే ఉద్యోగం. ఎప్పుడూ తిరుగుతూ ఉండాలి. కాబట్టి, ఏఈవోలకు మోటార్ బైక్‌లు కొనుక్కునేందుకు వడ్డీలేని రుణాలను కూడా ప్రభుత్వం అందిస్తున్నది. రైతుల కండ్లల్లో ఆనందం చూడాలన్నదే నా ఆకాంక్ష.

▪ కేసీఆర్

ఎటమటం !

## ఔను! కర్ణాటక మాడలే!

**కర్ణాటక** మాడల్ తెలంగాణలో అమలు చేస్తామని కాంగ్రెస్ నాయకులు నిజాయితీగా చెప్పడాన్ని అభినందించాల్సిందే! అంతా నిజమే చెబుతా, అబద్ధం చెప్పనని కోర్టులో ప్రమాణం చేసినంత చక్కగా ఎన్నికల ప్రచారంలో ఏదీ దాచుకోకుండా అన్నీ నిజాలే చెబుతున్నారు వాళ్లు. కర్ణాటకలో కరెంటు ఇచ్చేది ఐదు గంటలే అని నిజాయితీగా ఒప్పుకొన్న విషయం తెలిసిందే కదా! ఆ రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా ప్రచార రథంపై నుంచి కేపీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్ ప్రజలకు అభివాదం చేస్తూ, ‘అది అందిందా (మందు బాటిల్)’ అని మోచేతిని చూపిస్తూ సైగ చేయడం అప్పట్లో బాగా వైరల్ అయ్యింది. ‘ఇందులో మొహమాటం ఏముంది? ఎన్నికలు అన్నాక మందు పంచరా? రాత్రి అయితే లైట్ వేయరా?’ అని కొందరు ‘బుడ్డీ’మంతులు కాంగ్రెస్‌ను వెనకేసుకొచ్చారు. ప్రతి దాంట్లో కర్ణాటకను గుడ్డిగా ఫాలో అవుతున్న కాంగ్రెస్ నేతలు.. ఈ విషయంలోనూ అదే ధోరణిని అనుసరిస్తున్నారు. నకిరేకల్ కాంగ్రెస్ అభ్యర్థి వేదీరేశం భార్య ఎన్నికల ప్రచార రథం పై నుంచి ‘అన్నా! అది అందిందా?’ అని కళ్లతో సైగ చేస్తూ వాకబు చేశారు. ‘మీరు పంపించాక అందకుండా ఉంటుందా?’ అని ప్రజల నుంచి ప్రతి సైగ అందిందేమో, చిరునవ్వులు చిందిస్తూ ముందుకు సాగారు. మిగతా వారికి కూడా ‘అది అందిందో’ లేదో అర్సుకోవాలి కదా మరి!




• వెల్జాల

### ఖుల్లం ఖుల్లా

అన్నదాత సక్కగుండు ఇది నిజం
ఓర్వలేని తనమే కాంగిరేసు ఇజం
కర్ణాటక ఎత్తులు చెల్లవింక తమ్ముడు
మీ నాటకానికి తెరదించక తప్పదు!

మూడు గంటలు మీ నినాదం
వరుస బందులు మీ విధానం
మీరడిగే ఒక్క ఛాన్సు ఇవ్వలేం
పోయిన దరిద్రం తెచ్చుకోలేం

... కణ్వస



ప్రత్యూషను పరామర్శిస్తున్న కేసీఆర్ దంపతులు.. చిత్రంలో కవిత

ఎముకలేని చేయి. వెన్నపూస మనసు. తడి ఆరని గుండె. ప్రజాజీవితం నుంచి తెలంగాణ ఉద్యమం దాకా, పోరాట యోధుడి నుంచి పాలనాధీశుడి దాకా.. కేసీఆర్ ఆవిష్కృతమైన తీరు అనితర సాధ్యం. ఈ ప్రస్థానంలో ఎదురైన ఒక్కో సంఘటన ఒక్కో పథకానికి ప్రేరణ ఇచ్చిందంటారు ముఖ్యమంత్రి. వ్యూహరచనల్లో దిట్ట అనిపించుకున్న ఆయనే సందర్భం వస్తే రాజకీయాలకు అతీతంగా వ్యవహరించి విస్మయపరుస్తారు. తండ్రిలా మందలిస్తారు, అన్నలా ఆదరిస్తారు. కొడుకై అండగా ఉంటారు. అందుకే ఆయన అమలు చేస్తున్న పథకాలు కేసీఆర్‌ను మానవతకు మారుపేరుగా నిలబెట్టాయి.

# మానవతకు మారుపేరు

## ముఖ్యమంత్రి కేసీఆర్

> ‘విన్‌స్టన్ చర్చిల్ వార్ ప్రధానమంత్రిగా సక్సెస్ అయ్యారు. కానీ, రెగ్యులర్ ప్రధానమంత్రిగా ఫెయిల్ అయ్యారు. ఉద్యమకారులు ఉద్యమం బాగా చేస్తారు. వారికి పరిపాలన చేతకాదు. అట్టర్‌ఫ్లాప్ అయినవారే అందరూ. కానీ, కేసీఆర్ అందుకు భిన్నంగా నిలిచారు. వైవిధ్యమైన పాలన అందిస్తూ తెలంగాణను నవ్యపథాన నడిపిస్తున్నారు’
>
> • సీనియర్ పాత్రికేయులు (దివంగత) పొత్తూరి వెంకటేశ్వర్‌రావు

- ప్రభుత్వ పథకాల్లో ఆత్మీయ స్పర్శ
- నాటి సంఘటనలే సంక్షేమానికి ప్రేరణ
- ఆపదలో ప్రత్యర్థులున్నా ఆగని చేయూత
- గొప్ప మనసును చాటుకున్న సందర్భాలెన్నో..

### వెన్నపూస మనసుకు నిదర్శనాలెన్నో..

**తండ్రి,** సవతితల్లి చేతిలో చిత్రహింసలకు గురై చావుబతుకుల్లో ఉన్న ప్రత్యూషకు సీఎం కేసీఆర్ అండగా నిలిచారు. సరూర్‌నగర్‌లోని అవేర్ గ్లోబల్ దవాఖానలో చికిత్స పొందుతున్న ఆమెను తన సతీమణి శోభమ్మతో కలిసి పరామర్శించారు. కోలుకున్న తరువాత నర్సింగ్ విద్యకు అండగా నిలిచారు. ఆమె పెండ్లికి పెద్దగా నిలబడ్డారు.



**గుండె** సమస్యతో బాధపడుతున్న బాలుడు శరత్‌ను పరామర్శించిన తీరు కేసీఆర్ మనసుకు అద్దం పడుతుంది. వరంగల్ జిల్లా నర్మెట్టకు చెందిన భాగ్య, బాలయ్య దంపతుల కుమారుడు శరత్. గుండె సమస్యతో అపోలో దవాఖానలో చేరాడు. చికిత్స పొందుతున్న తరుణంలో ‘తాను కేసీఆర్‌ను చూడాలని, ఆయనతో మాట్లాడాలని’ (2014 మే 14) కోరాడు. బాలుడి అభ్యర్థనను ‘మేక్ ఏ విష్ ఫౌండేషన్’ ప్రతినిధులు కేసీఆర్‌కు చేరవేశారు. ఆ సందర్భంగా కేసీఆర్ అపోలో ఆస్పత్రికి వెళ్లి శరత్‌కు ధైర్యం చెప్పారు.

‘వెయ్యేండ్లేమీ బతుకం. ఉన్నంతకాలం ప్రజలకు సేవచేద్దాం. డబ్బు శాశ్వతం కాదు. కష్టాల్లో ఉన్నవారి పట్ల సానుభూతిని ప్రకటించి ఊరుకోవద్దు.. చేతనైన సాయం చేయాలి’ ఇదీ సీఎం కేసీఆర్ ఆచరణ విధానం. ఎవరైనా బాధలో ఉన్నట్టు తెలిస్తే వెంటనే స్పందిస్తారు. ఎన్నికల్లో తనపై పోటీ చేసిన కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి ఆరోగ్యం బాగోలేదని తెలుసుకుని, ముఖ్యమంత్రి హోదాలో ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు కేసీఆర్. క్యాన్సర్‌తో బాధపడుతున్న ముత్యంరెడ్డిని ప్రపంచంలోనే మెరుగైన వైద్యం అందించే స్లోన్ కెట్టరింగ్ హాస్పిటల్‌కు పంపించారు. రూ.1.65 కోట్లు ఆర్థిక సాయం అందజేసి ఉదారతను చాటుకున్నారు కేసీఆర్.



#### సరస్వతీపుత్రులకు లక్ష్మీకటాక్షం

పేదరికం ప్రతిభకు అడ్డు కాకూడదని ఎంతోమంది సరస్వతీపుత్రులకు కేసీఆర్ అండగా నిలిచారు. ఉద్యమంలో తనను తాను కాల్చుకొని అమరుడైన పోలీస్ కిష్టయ్య కూతురు ప్రియాంకను డాక్టర్‌గా చదివించారు. ఆదిలాబాద్ జిల్లా దండేపల్లికి చెందిన ఆజ్మీరా హరిరాం నాయక్ కూతురు ఆజ్మీరా బాబీని రూ.30 లక్షలతో అమెరికాలో కమర్షియల్ పైలెట్ కోర్సులో చేర్పించారు. ఖమ్మం పట్టణానికి చెందిన మూడోతరగతి విద్యార్థి లక్ష్మీ శ్రీజ ప్రతిభకు ముగ్ధులై రూ.10.16 లక్షలు సాయం చేశారు. ఇలాంటివి ఎన్నెన్నో!

#### ఉద్యమసూరీడు.. చల్లని చంద్రుడు

ఉద్యమంలో కేసీఆర్ కనబరచిన మానవీయత చరిత్ర పుటల్లో నిలిచిపోతుంది. నల్లగొండ ఫ్లోరైడ్‌పై పాదయాత్ర చేపట్టారు. ఫ్లోరైడ్ బాధితుల దయనీయ స్థితి మరే బిడ్డకూ రావొద్దని మిషన్ భగీరథను పూర్తి చేశారు. నేతన్నల ఆత్మహత్యలతో ‘ఉరి’సిల్లగా మారిన సిరిసిల్లకు, పోచంపల్లి నేతన్నల ఆకలిచావులకు చలించి ఊరూరా జోలెపట్టి ఆ మొత్తాన్ని బాధిత కుటుంబాలకు అందజేశారు. నాటి చేదు జ్ఞాపకాలే.. నేడు ఆమలవుతున్న ఎన్నో పథకాలకు బీజం వేశాయి. 2002లో ఉమ్మడి వరంగల్ జిల్లాలో అగ్నిప్రమాదంతో బిడ్డ పెండ్లి ఆగిపోతుందన్న గుబులుపట్టిన తండ్రి ఆవేదనను చూసి ఆ బిడ్డ పెండ్లిని దగ్గరుండి జరిపించారు. ఆ సంఘటన కల్యాణలక్ష్మి పథకానికి ప్రేరణ!

#### అమ్మ కడుపు చల్లగా

ఉద్యమకారుడిగా ఉంటూనే తనలోని ఉదారతను పలుమార్లు చాటుకున్న కేసీఆర్.. ముఖ్యమంత్రిగా ప్రతి పథకాన్నీ మానవీయ కోణంలో ఆవిష్కరించారు. నిరుపేదల సంక్షేమం ప్రభుత్వ బాధ్యతగా భావించారు. ఒకప్పుడు మాతాశిశు మరణాల సంఖ్య అధికంగా ఉండేది. ఈ పరిస్థితి మార్చాలని ‘కేసీఆర్ కిట్’ పథకాన్ని తీసుకొచ్చారు. దీని ఫలితంగా మాతాశిశు మరణాల సంఖ్య గణనీయంగా తగ్గింది. దవాఖానల్లో ప్రసవాల సంఖ్య వంద శాతానికి చేరుకున్నది. ‘అమ్మ ఒడి’, ‘కేసీఆర్ న్యూట్రిషన్ కిట్’ పథకాలు సైతం మానవీయ కోణంలో నుంచి వెలుగు చూసినవే.

#### అందరికీ ఆసరా

తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ఆసరా పింఛన్లు ఓ సంచలనం. వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మికులు ఇలా బతుకు భారంగా పరిణమించిన వారికి ప్రభుత్వం అండగా ఉంటున్నది. 2014 ఎన్నికల మ్యానిఫెస్టో రూపకల్పన సమయంలో ‘పేదవాళ్ల దగ్గర కొసరొద్దు’ అని తన మానవతను చాటుకుంటూ పింఛన్ మొత్తాన్ని వెయ్యిగా ప్రకటించారు. తర్వాత దానిని రూ.2,016కు పెంచారు. మరోవైపు తెలంగాణ ఏర్పాటుకు ముందు ఉస్మానియా, గాంధీ, నిమ్స్‌లో మాత్రమే ఉచిత డయాలసిస్ సెంటర్లు ఉండేవి. ఇప్పుడు వీటి సంఖ్య 103కు పెంచారు. ఏటా సుమారు 10వేల మంది కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఉచిత డయాలసిస్ సేవలు పొందుతున్నారు. బాధితులకు ఆసరా పింఛన్, ఉచిత బస్‌పాస్ అందిస్తున్నారు.

#### షరతుల్లేని సాయం..

ఒకప్పుడు ముఖ్యమంత్రి సహాయనిధికి పంపే దరఖాస్తులు బుట్టదాఖలు అయ్యేవి. ఆమోదం పొందినా అరకొర నిధులే విడుదలయ్యేవి. ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ విధానానికి స్వస్తి పలికారు. ఆపత్కాలంలో ప్రభుత్వం నిరుపేదలకు అండగా ఉండటం ప్రభుత్వ బాధ్యతగా భావించారు. ప్రాణం నిలబడ్డా చికిత్స కోసం చేసిన అప్పులు ఆ కుటుంబాన్ని రోడ్డుపాలు చేసిన సందర్భాలు ఎన్నో. ఈ పరిస్థితి ఉండకూడదని సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు గణనీయంగా పెంచారు ముఖ్యమంత్రి. ఉమ్మడి రాష్ట్రంలో పదేండ్లలో 1.85 లక్షల మందికి రూ.750 కోట్లు సాయం చేస్తే, తెలంగాణలో ఎనిమిదేండ్లలో నాలుగు లక్షల మందికి రూ.2,000 కోట్ల సాయం అందించడం కేసీఆర్ ఉదారతకు నిదర్శనం.

... నూర శ్రీనివాస్






**ప్రారంభం నుంచే సేవలు**

తెలంగాణ అస్తిత్వానికి ప్రతీకగా నూతన సచివాలయం రూపుదిద్దుకున్నది. ఈ పాలనా సౌధం 26 నెలల్లోనే పూర్తి చేసింది ప్రభుత్వం. 2023 ఏప్రిల్ 30న సెక్రటేరియట్ ప్రారంభోత్సవం జరిగింది. అదే రోజు నుంచి సేవలు కొనసాగాయి.



**నాలుగు నెలల తర్వాతే**

సెంట్రల్ విస్టా ప్రాజెక్టులో రూపుదిద్దుకున్న కొత్త పార్లమెంట్‌ను ప్రధాని మోదీ గత మే 28న ప్రారంభించారు. వెంటనే సేవలు అందుబాటులోకి రాలేదు. నాలుగు నెలల తర్వాతే ఇక్కడ సమావేశాలు జరిగాయి.

థౌజండ్ వాలా..

